Regd. No. H. NL. 18.
12 పేజీలు 75 పైసలు
6-1-1984 శుక్రవారం

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు నూతన సంవత్సరం శుభప్రదం కావాలని ఆశిస్తూ
రాజేశ్వరి స్టీల్స్
హోల్‌సేల్ ఇనుపవ్యాపారము
డీలర్స్: రాశి సిమెంటు
పాతపోస్టాఫీసురోడ్ - రంగామహల్ ప్రక్కన
నెల్లూరు - 524 001
ఫోన్: Off. 3732-5727

# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 55 సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 1

నూతన సంవత్సర శుభాకాంక్షలు
లేటెస్టు సూటింగులు, షర్టింగులకు
విమల్ సిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు-1
మహారాణి
(లేడీస్ ఎంపోరియం)

# అల్లుళ్ళకేకాదు, అబ్బాయికికూడా పదవి?

జనవరి తొమ్మిదవ తేదీనగాని, ఆలోపునగాని జరిగే మంత్రివర్గ విస్తరణలో ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు పెద్ద అల్లుడు డాక్టర్ వెంకటేశ్వరరావును చేర్చుకోవడం ఖాయమని తెలుస్తున్నది. మంత్రివర్గంలోకి కొత్తగా ఐదారుగురిని చేర్చుకుంటారని రాజకీయవర్గాల్లో ఊహా

**హైదరాబాదు లేఖ**

గానాలు కొనసాగుతున్నాయి. నిజానికి మంత్రివర్గవిస్తరణ చాలా కాలంగా వాయిదాపడుతున్నది. 15 మందితో కూడిన చిన్న మంత్రివర్గంతో ఏర్పాటుచేసిన రామారావు సంవత్సరకాలం పరిపాలించినప్పటికీ ఆశించినలక్ష్యం నెరవేరకపోగా పరిపాలనపై పట్టుతప్పింది. మంత్రులకు పనిభారంపెరిగి ఏ శాఖకూడా సమర్థవంతంగా అదుపులో వుండకోలేనిపరిస్థితి ఏర్పడింది. అందువల్ల రామారావు నాలుగు నెలలకిందనే మంత్రివర్గ విస్తరణ చేయాలని ముఖ్యమంత్రి సంకల్పించుకున్నప్పటికి డాక్టర్ వెంకటేశ్వరరావు అసెంబ్లీకి ఎన్నికైన తర్వాతనే మంత్రివర్గాన్ని విస్తరించదలచుకున్నందువల్ల వాయిదావేశారు. అయితే మారుటూరు ఎన్నికల్లో డాక్టర్ వెంకటేశ్వరరావు గెలుపు ఆశించినంత సులభం కాకపోగా, చావు తప్పి కన్నులొట్టబోయినవిధంగా మారింది. ముఖ్యమంత్రి అల్లుడికి సీటిచ్చి బంధుప్రీతి ప్రదర్శించారని జోరాస్థాయిలో జరిగిన ప్రచారంతో తెలుగుదేశంపార్టీ మెజారిటీ గతంలోకన్నా సగానికి పడిపోయింది. ఇక డాక్టర్ వెంకటేశ్వరరావుకు మంత్రిపదవి యిచ్చి ముఖ్యమంత్రి మరోసారి పొరబాటుచేయరని అందరు భావిస్తున్న ప్రస్తుత తరుణంలో ఆయన మంత్రి అవడం తథ్యమనే ఊహాగానాలు కొనసాగుతున్నాయి.

మంత్రిపదవి చేపట్టడానికి డాక్టర్ వెంకటేశ్వరరావుకు అన్నివిధాల అర్హతలు వున్నాయని ఆయన మద్దతుదారులు వాదిస్తుండగా, ఆయన రాజకీయాల్లోకి ప్రవేశించాలని అనుకోవడం మామకు కష్టాలను కోరితెచ్చుకోవడమేనని తెలుగుదేశం శాసనసభ్యులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి అల్లుడుగా తెరవెనుక పెత్తనం చెలాయించడానికి అన్నిరకాల అవకాశాలు వుండగా వెంకటేశ్వరరావు అసెంబ్లీకి ఎన్నికై మంత్రి కావాలని కోరుకోవడంలో అర్థంలేదని వారు అంటున్నారు. అయితే ఎవరేమనుకున్నప్పటికీ మంత్రి కావాలని వెంకటేశ్వరరావు, ఆయన తండ్రి చెంచురామయ్య గట్టిపట్టు పట్టుతుండడంతో వారికి లొంగిపోయే పరిస్థితి ముఖ్యమంత్రికి ఏర్పడిందని చెబుతున్నారు. ఉపఎన్నికలు ముగిసిన వెంటనే మంత్రివర్గ విస్తరణచేసి అల్లుని మంత్రివర్గంలోకి తీసుకుంటే ప్రజల్లో మరింత చులకనవుతానని భావించినందువల్లనే ముఖ్యమంత్రి జనవరిలో మంత్రివర్గ విస్తరణకు తలపెట్టినట్లు చెబుతున్నారు.

వెంకటేశ్వరరావు ప్రాబల్యం ఆయన అసెంబ్లీకి ఎన్నికైన తర్వాత మరింత పెరిగింది. ఇక ఆయన మంత్రివర్గంలో చేరితే ఆయన ప్రతిభకు పట్టపగ్గాలుండవని ముఖ్యమంత్రి చిన్నల్లుడు మాజీ మంత్రి చంద్రబాబునాయుడు ఆందోళన పడుతున్నట్లు తెలుస్తున్నది. అందువల్ల ఆయన తనదైన సొంతవర్గాన్ని నిర్మించుకోవాలని అందుకోసం తెలుగుదేశం వారిపైనేకాకుండా మాజీకాంగ్రెస్ వాదులపై ఆధారపడాలని నిర్ణయించుకున్నారట. దీనిననుసరించి ఆయన రాష్ట్రక్రీడా మండలి మాజీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి టి. అంజయ్య అనుచరుడైన ఎన్. ఇంద్రసేనారెడ్డిని తన ఇంటికి పిలిపించు

-తరువాయి 7 వ పేజీలో

కాబోయే కొత్తమంత్రుల్లో వెంకటేశ్వరరావు?

★

చిన్నల్లుడు చంద్రబాబునాయుడు శాసనసభకు?

★

పెద్దకుమారుడు జయకృష్ణ పార్లమెంటుకు?

★

జ్యోతిష్కుల హెచ్చరికతో అయినవాళ్లకు పదవులు?

14వ వార్షికోత్సవ ॐ శుభాకాంక్షలు

హోటల్ మురళీకృష్ణ

మద్రాసు బస్టాండు - నెల్లూరు - 524 003



మా మురళీకృష్ణ 14 సంవత్సరములు పూర్తిచేసుకొని 15వ సంవత్సరములో అడుగిడుతున్న శుభసందర్భమున ఆదరించిన అభిమానులకు - మిత్రులు - శ్రేయోభిలాషులకు - నెల్లూరుజిల్లా ప్రజానీకానికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

మా నేతృత్వంలో 5-1-84 తేది ఉదయం 7-30 గంటలకు

మురళీకృష్ణ నేతిమిఠాయిలు

ప్రకాశంపంతులు షాపింగ్ సెంటర్ - మద్రాసు బస్టాండు - నెల్లూరు
నందు ప్రారంభించినామని తెలుపుటకు సంతసించుచున్నాము.

ఫోన్: 5722

భవదీయుడు,
జి. గోపాలయ్య

రాజకీయ నాయకులు పార్టీలు మార్చడం కన్నా త్వరగా

# వేషాలు మార్చే 'ఫన్ డాక్టర్'

"డాక్టర్ వి. చంద్రశేఖరంగారు నటుడు, హాస్యనాటక రచయిత, పాత్రధారుడు. నాటకరంగ ప్రయోజనాన్ని పట్టించుకోని వెళ్ళిన ధీరశాలి. అప్పటి నుంచి దాదాపు 50 సంవత్సరాలుగా జీవితాన్ని [illegible] అంకితం చేసిన త్యాగధనుడు", అని ఆరోగ్యశాఖ మంత్రి, పార్టీ సీనియర్ సభ్యుడు శ్రీ పి. బాబుల్‌రెడ్డి అన్నారు.

హాస్యనాటకరంగ ప్రముఖుడైన శ్రీ వైద్యం చంద్రశేఖరం అభినందనసభ నిన్న ఇక్కడ 24 వ తేదీ రవీంద్రభారతిలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో జరిగింది. బాబుల్‌రెడ్డిగారు ఇంకా ఇల్లా అన్నారు. "చంద్రశేఖరంగారు భారతదేశమంతటా పర్యటించి నాటకసందేశాన్ని అందించారు. విదేశాలలో మన ప్రతిభను చాటి తమ ప్రతిభను చేకూర్చి వాగ్ధాటి చూపారు. ఆయన ఇతర దేశాలలో ఎట్టి పేరును. [illegible] శాశ్వతత్వం పొందేది. మనవారికి మనవారిని గుర్తించడం తెలియదు. ఈ విషయాన్ని కీర్తి శేషులు రాజమన్నారు ఎప్పుడో అన్నారు. ఆయన బహురూప ధారణం అద్భుతం. రాజకీయ నాయకులు పార్టీలు మార్చడంకన్నా త్వరగా రూపాలు మార్చుతారు. ఆయన ఎవరికీ స్వంతానికి ఏమీ అడగడు. ఆయనకు 80 ఏళ్ళు వచ్చాయి. ఆయన కళ తర్వాతి తరాల వారికి అందించడానికి పింఛనుగా నెలకు ఒక వేయి రూపాయలు నెలకొల్పి, ఆయనతోటి కళ ఇప్పించాలి".

అధ్యక్షత వహించిన మాజీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. వి. నారాయణరావు కిన్నెరసంస్థ కార్యకలాపాలు వివరించారు.

హైదరాబాద్
కిన్నెర ఆర్ట్ థియేటర్స్
సన్మాన సభపై
తిరుమల
రామచంద్ర
వార్తానివేదిక



సన్మానితుడు డాక్టర్ చంద్రశేఖరంతో పి. బాబుల్‌రెడ్డి
వి. బి. రాజు, ఎం. వి. నారాయణరావు తదితరులు

ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన న్యాయమూర్తి శ్రీ ఎ. గంగాధరరావు ప్రసంగిస్తూ, డాక్టర్ చంద్రశేఖరం తనకు చిన్ననాటినుంచి తెలుసునని, ఆయన ప్రపంచంలో ప్రథమశ్రేణికి చెందిన నటులలో గణ్యులని, రంగస్థలాభివృద్ధికి కృషిచేసిన వారిలోను, హాస్యనాటక రచనా, ప్రదర్శనలలోను ప్రథములని అన్నారు. విదేశాలలో షష్టిపూర్తి ఆయనకు బ్రహ్మరథం పట్టేవారని అన్నారు.

ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీ వల్లూరి బసవరాజు ప్రసంగిస్తూ చంద్రశేఖరంగారిని 40 ఏళ్ళనుంచి ఎరుగుదునని తెలంగాణాలో 1948 లోనే ఆయనతో పెక్కు ప్రబోధక నాటకాలు

—కొరవ 8 వ పేజీలో


National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.






National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

8B-2470


## యాడ తండ్రీ!

పి. భరణీకుమార్

బడిపిల్లల భోజన మెక్కడ?
నిరుద్యోగుల కుద్యోగ లెక్కడ?
యాడ తండ్రీ! నీరుకు చేసిన
మన ప్రమాణములు?

ఆరుకోట్ల ప్రజావాహినీ
కలల ఊహలలో వెలిగిన
రామరాజ్యం నేడెక్కడయ్యా
ఉంది? చూపించు?

అసెంబ్లీ అంతఃకలహాల్లో
ప్రజాసమస్యల పరిష్కారమెక్కడ?
పుడమి తల్లినిపీకి పోయిన
ధరలు నేడేవి తండ్రీ?

ఉదారంగా వినాదాలను
కంచిపెట్టని రోజులేవీ!
దుక్కిదున్నిన రైతుకు
గిట్టుబాటు ధర లెక్కడయ్యా?

ఎక్కడయ్యా కిచ్చిన నీ
చొప్పలోపల నాలుగుమెతుకులు?
కష్టజీవుల ఎంపాయుల
ప్రాణవాయువు లేవి తండ్రీ?

నిరుపేదలు, నిరుద్యోగులు
కడుపుమండిన కార్మికులు
మానవతుంగు ఆర్తులకు
ఒరగ బెట్టినదేమి?

మాయమాటల మూట విప్పి
గద్దెనెక్కిన ముఖ్యమంత్రీ!
యాడ తండ్రీ! నీవు చేసిన
మన ప్రమాణాలు?

—(శ్రీశ్రీ 'ఎవరెస్ట్' కవితకు పేరడీ)

## బ్రతుకుతెరువు కోసం గూడూరునుంచి బయల్దేరిన బాటసారి ముప్పయ్యేళ్ల తర్వాత కేరళలో ఈనాడొక లక్షాధికారి!

"కూలికోసం
కూలికోసం
వలసలో
బ్రతుకుతామని"
నాడు మున్నుడు అయిదేళ్ళ కిందట

పరిచయం

గూడూరు స్టేషన్లో రైలెక్కిన రమణయ్య, ఏనాటికైనా ఒకానొక లక్షాధికారిగా తిరిగిరాగలనని కలలోకూడా ఊహించి ఉండరు. రెండుజతలగుడ్డలు, ఎస్. ఎస్. ఎల్. సి. సర్టిఫికెట్టు ఒక సర్టిఫికేటు.

ఇది ఆనాటి రమణయ్య ఆస్తి. ఈనాడు కేరళలో దినదినప్రవర్థమాన మవుతున్న రెండుమూడు పరిశ్రమలు, భవంతులు, బ్యాంకు అకౌంట్.... ఇదీ రమణయ్య ఆస్తి.

ఇటీవలొకరోజున నెల్లూరు రైల్వేప్లాట్ ఫారంమీద యాదృచ్ఛికంగా రమణయ్యగార్ని కలుసుకున్నారీ విలేకరి. పండిపోయిన శరీరం... నిగనిగలాడే బట్టతల, బాగా పొడుగ్గా పెరిగిన తెల్లగడ్డం; అద్దరు గుడ్డల్లో చాలా నిరాడంబరంగా వున్నారు. పారిశ్రామికు లనిపించరు. ఏ ఆధ్యాత్మిక వాదో అనిపిస్తారు. చాలా నెమ్మదిగా అతికూరిమి మాట్లాడారు. గూడూరి యింకా నున్నారు; కేరళలో స్థిరపడ్డానన్నారు. పరిశ్రమలు స్థాపించి నాలుగురాళ్ళు వెనకేసుకోవాలనే ఉద్దేశంలో హైదరాబాద్ వెళ్దాం.... కాకపోతే మద్రాసుకో వెళ్దాం అనుకున్నాం. కానీ కేరళకువెళ్ళి స్థిరపడటం ఆసక్తి కల్గించింది. కేరళకే ఎందుకు వెళ్ళాల్సివచ్చింది? ఎప్పుడు వెళ్ళారు? ఎట్లావెళ్ళారు? అనే ప్రశ్నలు

1948 లో బ్రతుకుతెరువు వెతుక్కుంటూ బయల్దేరారు పి. వి. రమణయ్య. అప్పటికాయన వయస్సు ఇరవై

—కొనసా 11 వ పేజీలో



ఢిల్లీలో రాష్ట్రపతి జైల్‌సింగ్‌తో పి. వి. రమణయ్య

# నిమ్మచెట్లమధ్య బొప్పాయి సాగు లాభదాయకం

నెల్లూరుజిల్లాలో నిమ్మతోట్ల మధ్య బొప్పాయిచెట్లువేసి, కాయలు నుండి పాలు తీసి, "పాపయిన్" అనేపదార్థం తయారు చేయడంద్వారా ఎకరాకు పదివేలరూపాయల అదనపు ఆదాయం పొందవచ్చునని వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టరు

ఆర్. పద్మనాభం
వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టరు

శ్రీ ఆర్. పద్మనాభం వ్రాస్తున్నారు. ఇందులో బొప్పాయిసాగు, ఆ తర్వాత "పపయిన్" తయారీ పేర్వేరు అంశాలు ఈ వారం సాగుమగూర్చి తెలిసికొందాం.

బొప్పాయిలో అనేకరకాలున్నాయి. 1) వాషింగ్టన్ అనేరకం పూతలోనే ఆడ మగ వుంటాయి; అందువల్ల ఒకే పాదులో ఆడమగ మొక్కలను వేయవలసిన అవసరంవుండదు. కాయలనుండి పాలు తీసివేసినతర్వాత పండ్లనుండి జామ్ తయారీకి ఇది చాలా అనుకూలమైనరకం. 2) సిలిస్టైన్స్ అనేరకం కాయలలో పాలు ఎక్కువగా వుంటాయి. పపయిను బాగా తయారవుతుంది. 3) పెరడేనియా రకంపాపయిన్ బాగాదొరుకుతుంది. బిళ్ళ వేయడానికి అనుకూలంగా వుంటుంది. 4) పెంక్షనెం, 7-పాపయిన్ ఉత్పత్తికి తగినది. 5) కో-1 రకం చెట్టు కురచ, బిళ్ళకు పనికివస్తుంది.

బొప్పాయిలో ముఖ్యమైన రకాలివి. హెక్టారుకు (అంటే సుమారు 2 1/2 ఎకరాలు) 200 నుండి 250 గ్రాముల విత్తనం అవసరమవుతుంది. విత్తిన మడిలో నారుపోయటం మంచిది. విత్తిన 15-20 రోజులలో మొలకెత్తి రెండు నెలలలో నాటుకువస్తుంది. మొక్కకు మొక్కకుమధ్య 2 1/2 మీటర్లు, అంటే సుమారు 8 అడుగు దూరం వుండాలి. గొయ్యి, వెడల్పు, లోతు ఒకటిన్నర అడుగులుండునట్లు గుంటలుత్రవ్వి వాటిని బాగాఎండనివ్వాలి. ఎరువు మట్టిమిశ్రమంతో గుంటలనునింపి, మొక్కలను నాటాలి. ఎకరాకు 680 మొక్కలు సరిపోతాయి. మొక్కలు నాటడంలో ప్రతి 10, 20 ఆడమొక్కలకు, ఒక మగమొక్కఉండేటట్లు చూడాలి. లేకుంటే ఫలోత్పత్తి జరగదు ఒక్కొకగుంటలో రెండు మూడు మొక్కలు నాటడంమంచిది. మొక్కలను వర్షాలువిరిదిపోయినతర్వాత నాటడం

—కొనసా 11 పేజీలో





## అయస్కాంత చికిత్స

రక్తపుపోటు (High & Low) ఉబ్బసము (Asthma) మరియు దీర్ఘకాలపు వడుములునొప్పులు. మోకాళ్ళనొప్పులకు అయస్కాంత చికిత్సచేయబడును.

డా॥ నాగేశ్వరరావు, M.B.B.S.
వెంకటసుబ్బయ్య కంటి వైద్యశాల,
మద్రాసు పేటరోడ్డు-నెల్లూరు-1


## మహిళా సూపర్‌బజారు మహిమ-స్టీలుపాత్రలుకూడా తుప్పుపట్టినాయట!

ఈ మగవాళ్ళే నాలుగురోజులకంటా జట్లుజట్లువట్టుకొని రచ్చకెక్కి రభస చేస్తేదే; ఆడవాళ్ళయితే ఎంతో గుట్టుగా గుంభనంగా ఒద్దికగా సంసారపక్షంగా సంస్థలను నిర్వహించగలరు- అని మాకెందుకో ఒక విశ్వాసమ్మకం. పది మంది ఆడవాళ్ళు కలిసి ఒక సంస్థను నెలకొల్పితే, అది పదికాలాలపాటు పదిలంగా ఉండగలదని అనుకొనేవాళ్ళం - ఆంధ్ర మహిళామండలి వంటి సంస్థలను చూచి. కానీ మన సింహపురి మహిళా సూపర్ బజారు వంటి సంస్థలకు పట్టిన దుర్గతిచూస్తే రాజకీయ్యాలలో ఆడవాళ్ళుకూడా ఏమీతీసిపోరు సరికదా, నాలుగాకులు ఎక్కువే చదివినట్టున్నారని అనుకోవలసివస్తుంది. మూడుపువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లి కాపోవలసినదిగా వినవర్ధిల్లాల్సిన ఆ సహకారసంస్థను సరిగ్గా ఏడేళ్ళలో నామమాత్రావశిష్టంచేసి భ్రష్టుపట్టించారంటే ఏమనుకోవాలి చెప్పండి!

దివాలాతీసింది. అని మేము రాస్తే శకుంతలమ్మగారికి, ఓయబ్బో చాలా కోపం వచ్చిందండీ! 'పూర్తిగా వాస్తవ విరుద్ధమైన విషయాలతో, కల్పనలతో' రాశామట: 'విషయసేకరణ సంపూర్ణంగా చేయలేదట. విషయసేకరణ ఎట్లాచెయ్యాలన్నది మేము ఇక ఆమె దగ్గర పాఠాలు నేర్చుకోవాలికాబోలు:

ఇంతకూ ఆమె పంపిన ఖండనలో 'సమాధానం' సమాధానంకాదు; సమర్థన, అది అసమర్థ సమర్థన.

ముందుగా ప్రకటన చేయకుండా, పదిమందికి తెలిపేట్టు చేయకుండా సూపర్ బజారులోని వర్కర్లు, పాత్రసామాను, గుడ్డలు వగైరాలు 'వేలం' పేరుతో 'అయిన వాళ్ళకి అందరూ దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకొన్నట్టు' పంచుకున్నారని మేమురాస్తే, ఆమాట అటుంచి, తమ యంతి మీద దండెత్తి దీ మేనేజింగ్ డైరెక్టరు, దమయంతి, వరోజినిగార్లు పదవులందుకుంది పైరొంగే నాటికి సూపర్ బజారు తీవ్రనష్టంతో 'వ్యాపారం నడవ లేని స్థితిలో ఉందట. 2 లక్షలా 88 వేలతో వ్యాపారం సాగించిన సూపర్ బజార్ను దమయంతి దివాలా తీయించిందని అంటూ. తాము ఎన్నికైన తర్వాత ఒక 'ప్రిస్టేజి'గా భావించి, తమ సొంత డబ్బు రు 20 వేలు పెట్టి సూపర్ బజారును బాగుపర్చడానికి ప్రయత్నించామని చెప్తుంది. అలా మరి వేలం వేయాల్సిన పరిస్థితి ఎందుకో మాత్రం చెప్పదు. శకుంతలమ్మ పాలనలో, 1979-

ఇది సమాధానమా-
సమర్థనా?

80లో లక్ష16వేలు నష్టంచూపించారట. బియ్యం కొనుగోలుకు సంబంధించి నాయుడు దశరథరామరెడ్డి రైస్‌మిల్లుకు

—కొనసా 11 వ పేజీలో


FOR EXPERT SERVICE
AND GENUINE SPARES

Service Service Service

Refrigerators
Bottle Coolers
Air-conditioners
Water Coolers
(All Makes)

Contact :

**Babu Electronics**
KAPU STREET — NELLORE
Phone : 4212.



**Kelvinator**
**REFRIGERATORS**




AUTHORISED STOCKIST : Phone : 5078
SALES & SERVICE
Sainathan & Company.
NELLORE - 524 001

# పరిచయం

(4 వ పేజీ తరువాయి)

[illegible]

## బొప్పాయి సాగు

(4 పేజీ తరువాయి)

[illegible]

Horticulturist,
Regional Fruit
Research Station,
Chetta Palli:
Coorg Dt, Karnataka State.

[illegible]

## మహిళా సూపర్ బజార్

(4 పేజీ తరువాయి)

[illegible]

## ప్రశ్నలు

(9 వ పేజీ తరువాయి)

[illegible]

కె. సుబ్బారాయుడు నెల్లూరు

[illegible]




In the Court of the Addl. Subordinate Judge Chittoor

O E. P. No. 81/82

O. S. No. 99/80

Between:

Sri Lakshmi Finance Corpn. (Regd) Puttur -D.Hr.

Sale Notice to J D.Rs.

And

E. Munirathnam Chetty -J.D Rs.

To

Sri E Munirathnam Chetty S/o. Emmidisetty Pattabhi Chetty, Seshapiran Street, Chittoor.

పై E P.లో ప్రతివాది [illegible] 28 1-84 తేదీ ఉదయం 11 గంటల నుండి బహిరంగముగ [illegible]

షెడ్యూలు: చిత్తూరు జి॥ చిత్తూరు [illegible]

C. Bhakthavathsalu,
Advocate for D.Hr

# నూతన సంవత్సర శుభాకాంక్షలతో

గూడూరులో మంచి శాకాహార భోజనశాల లేనికొరత తీర్చేందుకు బస్టాండుకు, రైల్వేస్టేషనుకు సమీపంలో

**5-1-84 ఉదయం 10-30 గంటలకు**

షార్ప్ ఎంటర్‌ప్రైజస్‌వారి అధ్వర్యంలో

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారిచే ప్రారంభింపబడినది.

# హోటల్ అన్నపూర్ణ

శాకాహార ఫలహార - భోజనశాల

ముత్యాలపేట (పి. ఆర్. క్లబ్ బిల్డింగ్స్) గూడూరు

అనుభవము కల్గిన వంటవారిచే రుచి - శుచిగల వంటకాలు, భోజనము, స్వీట్సు మరియు కూల్‌డ్రింక్స్ పరిశుభ్రంగా తయారుచేయబడుచున్నవి.

**పార్టీలు, డిన్నర్లు మా ప్రత్యేకత**

---

షార్ప్ ఎంటర్‌ప్రైజస్ నేతృత్వంలో ప్రారంభింపబడిన హోటల్ అన్నపూర్ణకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు

**ఎ. సుబ్బరామయ్య & కో**
డీలర్లు: జె. కె. టైర్స్
గూడూరు

**సి. అనీల్ కుమార్**
శ్రీనివాస ఫ్యూయల్స్
జి.ఎన్.టి. రోడ్డు, చిల్లకూరు

**సిప్పీ వీడియో**
గూడూరు

**వి. కె. టైలర్సు**
గూడూరు

**విజయా స్టోర్సు**
పి. ఆర్. క్లబ్ బిల్డింగ్స్
గూడూరు

**పి. ఆర్. క్లబ్**
గూడూరు

**ప్యారడైజ్ జనరల్ మర్చంట్స్**
పి ఆర్. క్లబ్ బిల్డింగ్స్
గూడూరు

**సౌత్ ఇండియన్ మైనింగ్ ఇన్‌స్టిట్యూట్**
గూడూరు

**సదరన్ సిలికామైన్సు**
గూడూరు

**కుమారస్వామి సిలికామైన్సు**
మోమిడి

**జనరల్ ఏజన్సీస్**
విజయవాడ

**కావేరి ఎంటర్‌ప్రైజస్**
గూడూరు

**మెట్రో షూ కంపెని**
గూడూరు


Edited, Printed & Published by M. Sreekantamurthy at the Zamin Ryot Press, Thippirajuvari Street, Nellore. (A. P.)